ఈనాడు
THE LARGEST CIRCULATED DAILY IN ANDHRA PRADESH
31-07-2014

# భారతీయ విద్యార్థులకు అత్యుత్తమ రక్షణ: బెలారస్ రాయబారి




జూబ్లీహిల్స్, న్యూస్‌టుడే: ఉన్నత విద్య కోసం తమ దేశానికి వచ్చే భారతీయ విద్యార్థుల విషయంలో ప్రత్యేక రక్షణ చర్యలు చేపడుతున్నామని భారత్‌లో బెలారస్ రాయబారి షెర్గీ ట్రాట్స్యాక్ తెలిపారు. బంజారాహిల్స్‌లోని తాజ్ డెక్కన్‌లో బుధవారం నగరానికి చెందిన మెడికో అబ్రాడ్ సంస్థ ఆధ్వర్యంలో బెలారస్‌లో వైద్యవిద్యపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ తమ దేశంలో వైద్య విద్యకు విస్తృతమైన అవకాశాలు ఉన్నాయన్నారు. విటెస్ విశ్వవిద్యాలయ వైస్ డీన్ అలెనా బెలియాకోవా మాట్లాడుతూ ఇక్కడ ఎంబీబీఎస్‌ను తమ దేశంలో ఎండీగా పరిగణిస్తామని అలాగే ఎండీని ఎంఎస్‌గా పరిగణిస్తామని తెలిపారు. మెడికో అబ్రాడ్ మేనేజింగ్ పార్టనర్ వి.రాజారాం మాట్లాడుతూ ఎంబీబీఎస్‌తో పాటు ఉన్నత విద్యకు బెలారస్ అనువైందన్నారు.